పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా విద్యాధికారి రాధాకిషన్

అమ్మ ఆదర్శ పాఠశాల సమావేశంలో హెచ్ఎంలకు సూచనలిస్తున్న జిల్లా విద్యాధికారి

రామాయంపేట, మే 21 : అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని మండల వనరుల కార్యాలయంలో రెండు మండలాల ఎంఈవో, హెచ్ఎంలతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలిచ్చారు. వచ్చే వార్షిక సంవత్సరం ప్రారంభం నాటికి రామాయంపేట, నిజాంపేట మండలాల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శపాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అందించే మెను బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, ఎంఎస్వో నవీన్ కుమార్, శ్రీనువాస్, యాదగిరి, ఏఈ కుశాల్, సీఆర్పీలు రాజు, రజిత, సంతోశ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు విరాళం

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు విరాళం అందజేస్తున్న చల్మేటి నరేందర్ భాగ్యలక్ష్మి దంపతులు

నిజాంపేట, మే 21 : మండల కేంద్రం నిజాంపేటలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు దాతలు తమ వంతుగా సహకారం అందిస్తున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన చల్మేటి నరేందర్ భాగ్యలక్ష్మి దంపతులు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు తమ వంతు రూ. 25 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. గ్రామస్తులు ప్రసాద్, వెంకటేశ్‌గౌడ్, సిద్ధిరాంరెడ్డి, మహేశ్, స్వామి, తిరుపతి, తిరుమల్, వెంకటేశం తదితరులు ఉన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నర్సాపూర్, మే 21 : నర్సాపూర్ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ పరిశీలించారు. ఒకటో వార్డులో ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణం, రెండో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను,13వ వార్డులోని అంగన్‌వాడీ పాఠశాల ఎదుట సీసీ ఫ్లోర్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం 7వ వార్డులో పర్యటించి ఖాజీగల్లిలోని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వార్డుల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ నాయకులు ఫైజాన్ అర్బాస్, జబ్బార్, అక్బర్, రమేశ్ పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో వ్యవసాయం లాభదాయకం

జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య

చేగుంట, మే 21 : ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని, జిల్లా ఉద్యానశాఖ అధికారి నర్సయ్య అన్నారు. నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన రైతు అబ్దుల్ సత్తార్ వేసిన అయిల్ పామ్ సాగు పంటను జిల్లా ఉద్యనశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. అయిల్‌పామ్ సాగులో ఏర్పాటు చేసిన డ్రిప్ లో ఫర్టిగేషన్ పద్ధతి ద్వారా అందించడం, యాసిడ్ ట్రీట్మెంట్ పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సాగు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో క్లస్టర్‌లెవల్ ఉద్యాన అధికారులు రామకృష్ణ, మౌనికరెడ్డి, సంతోష్, ఆయిల్ పామ్ జిల్లా మేనేజర్ డాక్టర్ కృష్ణ, మైక్రో ఇరిగేషన్ కంపెనీ సిబ్బంది, ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ సిబ్బంది, ఏఈవో విజృంభణ, రైతులు మహిపాల్, బోనగిరి బాగులు తదితరులు ఉన్నారు.

చేగుంట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

చేగుంట,మే21:చేగుంట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి అన్నారు.ఈ సంవత్సరం బాలికలకు హాస్టల్ వసతి ప్రారంభం కానున్నట్లు, ఇంగ్లిషు మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు గలవని, ఒక్కో గ్రూపుకు 40సీట్లు మాత్రమే ఉంటాయని,ఎలాంటి ఫీజుల లేకుండా పూర్తిగా ఉచితంగా,ఫ్రీ టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్,స్పెషల్ క్లాస్‌లు, సీఏ ఈటీసీ, డిజటల్ క్లాసులు,డైలీ స్టడీ ఆవర్స్,ల్యాబ్ వంటి సదుపాయాలు ఉన్నాయని విద్యార్థులు www,tsmodal school.com వై బ్ సైట్ ద్వారా ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించబడుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌నకు శివాని ఎంపిక

శివాని

మిరుదొడ్డి, మే 21 : మండలంలోని కొండాపూర్ జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థి దాసరి శివాని ఎస్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌నకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్ మంగళవారం తెలిపారు. విద్యార్థినికి నాలుగు సంవత్సరాల పాటు ఒక్క సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున ప్రభుత్వం స్కాలర్ షిప్‌ను అందజేస్తుందని తెలిపారు. శివాని స్కాలర్ షిప్‌నకు ఎంపిక కావడంపై గ్రామస్తులు అభినందలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ మహేశ్ గుప్తా

శివ్వంపేట, మే 21 : మండలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా అన్నారు. మంగళవారం మండలంలోని టిక్య దేవమ్మగూడెం తండాలో లంసావత్ ధనరాజ్‌కు చెందిన ఇంటి పైకప్పు రేకులు కూలిపోవడంతో జడ్పీటీసీ పరామర్శించి, రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే తండాకు చెందిన బానోత్ కమ్లి భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో, పరామర్శించి రూ. 5 వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఆయన వెంట రాజేందర్, శ్రీనివాస్, విట్టల్, తేజ, సికిందర్, కిషన్, రవీందర్, తదితరులు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

అల్లాదుర్గం, మే 21 : అల్లాదుర్గం ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం జడ్పీ సీఈవో శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి భారతిహోళికేరి

చేగుంట, మే 21 : ధాన్యం కొనుగోలును త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లర్లకు తరలించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి భారతిహోళికేరి అన్నారు. మండలకేంద్రమైన నార్సింగి లోని ఐకెపీ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం వద్ద ధాన్యం తక్కువగా ఉండడంతో రైస్ మిల్లర్ల నుంచి ట్రాక్‌సీట్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాక్‌సీట్స్ వచ్చిన వెంటనే రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్ నిర్వాహకులకు సూ చించారు. మెదక్ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో జయ చంద్రరెడ్డి,తహసీల్దార్ ఖరీం, ఐకేపీ శంకర్ నిర్వాహకులు ఉన్నారు.

నార్సింగిలో అధికారులకు పలు సూచనలు చేస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి భారతిహోళికేరి

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

తూప్రాన్, మే 21: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేకాధికారి భారతి హోళికేరి అధికారులను ఆదేశించారు. మంగళవారం తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి, యావాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెమెన్యూ) వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డితో కలిసి పరిశీలించారు. ఆమె వెంట తూప్రాన్ తహసీల్దార్ విజయలక్ష్మి, ఐకేపీ ఏపీవో రుక్మిణి, ఆయా గ్రామాల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం..

రైతులతో మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు

నర్సాపూర్, మే 21 : వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి ఇతర జిల్లాలకు రవాణా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గౌరీశంఖర్, సీసీ ప్రవీణ, సీఏ మహేశ్వరి, గ్రామ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం రాశిలో పాము కలకలం

కొల్చారం , మే 21 : మండల పరిధి తుక్కాపూర్‌లో మంగళవారం ధాన్యం కుప్పలోకి పాము వచ్చి కలకలం రేపింది. రైతు నవీన్ కుమార్ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచాడు. యథావిధిగా మంగళవారం వచ్చి టాపర్ తీసి చూడగా, అందులో నుంచి ఏడు అడుగుల పాము దర్శన మివ్వడంతో అంతా కంగారు పడి, పామును కర్రలతో కొట్టి చంపారు. ధాన్యానికి మొలకలు రావడమే కాకుండా ఇలా పాములు, తేళ్లకు స్థావరమవుతున్నాయని, పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ధాన్యం తరలించేలా చూడాలన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చేగుంట/చిన్నశంకరంపేట,మే 21: ఆకాల వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభు త్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణసమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు అక్కమొళ్ల మైసయ్యయాదవ్ అన్నారు. చిన్నశంకరంపేట, చేగుంట మండలం వడియారంలో చేగుంట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోయింది. కొన్ని చోట్ల మొలకలు వచ్చాయి. రైతులు అప్పులు తెచ్చి పెట్టు బడులు పెట్టి వ్యవసాయం సాగు చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చే శారు. లేని యెడల రైతుల పక్షాణ న్యా యం జరిగేవరకు పోరాడుతామని తెలిపారు.

చేగుంట : ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు రక్షణసమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు మైసయ్యయాదవ్

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

రేగోడ్, మే 21 : మండల కేంద్రంలోని ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ బాలలక్ష్మి పరిశీలించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యం కొనుగోలు టోకెన్ ప్రకారం తీసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. తహసీల్దార్ వెంట కో-ఆప్షన్ చోటుమియా, రైతు లు, సిబ్బంది ఉన్నారు.

కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలి

కలెక్టర్ రాహుల్ రాజ్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మున్సిపాలిటీ, మే 21: కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకమని, ఇందుకోసం అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏఆర్వోలు, మెదక్, నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు రమాదేవి, శ్రీనివాస్, జైచంద్రారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితర అధికారులతో కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించినందుకు వారిని అభినందించారు. కౌంటింగ్ ప్రక్రియ సైతం ఎటువంటి పోరపాట్లు జరుగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు కలిపి 17 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు. జనరల్ కౌంటింగ్ నిర్వహణలో మెదక్ నియోజకవర్గానికి 20 రౌండ్ల ద్వారా కౌంటింగ్, నర్సాపూర్ నియోజకవర్గానికి 22 రౌండ్ల ద్వారా కౌంటిం గ్ చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి రౌండ్ కు 14 టేబుల్స్ ఏర్పాటు చేసి 14 పో లింగ్ స్టేషన్లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. మొత్తం పార్లమెంట్ పరిధిలోని 7 సెగ్మెంట్ పరిధిలో ఒక రౌండ్‌కు 119 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి లెక్కింపు సమాచారం అందుతుందన్నారు. అంతకు మందు కౌంటింగ్ ప్రక్రియ పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సంబంధిత వాటిపై మాస్టర్ ట్రైనర్ జై చంద్రారెడ్డి కౌంటింగ్ సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు.

పటిష్ట భద్రత నడుమ ఈవీఎంలు

నర్సాపూర్, మే 21 : పటిష్ట భద్రత నడుమ స్ట్రాండ్‌రూమ్‌లో ఈవీఎంలు ఉన్నాయని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ టీవీలో కంట్రోల్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ హాల్ స్ట్రాంగ్‌రూమ్‌లను సంబంధిత ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. తహసిల్దార్ కమలాద్రి, సిబ్బంది ఉన్నారు.

పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

మెదక్ రూరల్, మే 21: ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ మండల పరిధిలోని మాచవరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సీఈవో శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూస్తాం..

ఎరువులు, విత్తనాల దుకాణాలను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి గోవింద్

రామాయంపేట, మే 21 : జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎరువులు, విత్తనాలు సిద్ధంగా ఉంచామని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ అన్నా రు. మంగళవారం రామాయంపేటకు విచ్చేసిన ఆయన ముందుగా ఎరువులు, విత్తనాల దుకాణాలను సందర్శించి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. అక్కడి నుంచి రామాయంపేట పట్టణంలోని రైతు వేదికలో జరుగుతున్న నేస్తం కార్యక్రమానికి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. రాబోయే ఖరీఫ్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులను సిద్ధంగా ఉంచామన్నారు. రైతులు దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు తీసుకునే ముందు కచ్చితంగా వ్యాపారస్తుల వద్ద నుంచి రసీదు పొందాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయశాఖ అధికారి వసంత సుగు ణ, రామాయంపేట, నిజాంపేట మండల వ్యవసాయశాఖ అధికారులు రాజ్‌నారాయణ, సతీశ్, హరిప్రసాద్ ఉన్నారు.

డంపింగ్‌యార్డు సందర్శన

కంపోస్టు వనరులను పరిశీలిస్తున్న కమిషనర్ నర్సయ్య

గజ్వేల్, మే 21: మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డులో బయోమైనింగ్ విధానంలో జరుగుతున్న కంపోస్టు ఎరువులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి. నర్సయ్య పరిశీలించారు. బయోమైనింగ్ విధానంలో రీసైక్లింగ్ చేసే పొడి వనరులు, కంపోస్టు ఎరువులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఈ కిష్టన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కౌడిపల్లి, మే 21 : మండల కేంద్రమైన కౌడిపల్లిలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. కచ్చితంగా వాహనదారులు హెల్మెట్ ధరించి బైక్ నడపాలన్నారు. నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు రోడ్డుపై నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపైకి వచ్చి బైక్‌లు నడిపితే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఏఎస్సై విఠల్ తెలిపారు. వాహనాల తనిఖీలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

గజ్వేల్, మే 21 : మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ బాబునాయక్ డీలర్లను హెచ్చరించారు. గజ్వేల్, కొండపాక, రాయపోల్ మండలాల్లోని విత్తనాలు, ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ డీలర్ల సమావేశాన్ని గజ్వేల్‌లోని రైతువేదికలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు సంబంధించిన విత్తనాలు, ఫర్టిలైజర్ మందులను రైతులకు అందుబాటులో ఉంచామని, కల్తీ విత్తనాలు అమ్మినా, అధిక ధరలకు విక్రయించాలని ప్రయత్నించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గజ్వేల్, కొండపాక ఏవోలు నాగరాజు, ప్రియదర్శిని, ఏఈవోలు, డీలర్లు ఉన్నారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన

నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్పీవో సతీశ్‌కుమార్

నిజాంపేట, మే 21 : గ్రామ పంచాయతీ అసెట్స్ వెరిఫికేషన్‌లో భాగంగా డీఎల్పీవో సతీశ్ కుమార్ నందిగామ గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కొనసాగుతున్న పల్లెప్రగతి పనులతో పాటు గ్రామ పంచాయతీ రికార్డులు, డంపింగ్ యార్డు, నర్సరీ, క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం పరిశీలించి నిర్వాహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలత, వన సేవకులు ఉన్నారు.

దండుపల్లిలో వ్యక్తి అదృశ్యం

గండి రాజు (ఫైల్)

మనోహరాబాద్, మే 21 : దండుపల్లి గ్రామానికి చెందిన గండి రాజు ఇంట్లో ఫోన్ విషయంలో గొడవపడి మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇంట్లో వెతికినా ఫలితం లేకపోవడంతో రాజు భార్య మనోహరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

అందుబాటులో జనుము విత్తనాలు

మాట్లాడుతున్న మనోహరాబాద్ ఏవో స్రవంతి

మనోహరాబాద్, మే 21 : మనోహరాబాద్ మండల కేంద్రంలోని రైతు సేవాకేంద్రంలో జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో స్రవంతి తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. 40 కిలోల జనుము విత్తనాల బ్యాగు రూ. 1448లకు అందుబాటులో ఉందన్నారు. రానున్న రెండు రోజుల్లో అధిక వర్షాలు ఉన్నందున త్వరితగతిన వరి కోతలు ముగించుకోవాలని సూచించారు.

నేడు ఐదు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, మే 21: నేడు ఐదు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు, ఇతర పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ రూరల్ ఏఈ తిరుపతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్ఎఫ్ సబ్‌స్టేషన్‌తో పాటు ర్యాలమడుగు, పాతూర్, రాజ్‌పల్లి, మక్తభూపతిపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎల్‌వోసీ అందజేత

నర్సాపూర్, మే 21 : బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీని నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మంగళవారం నర్సాపూర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. మాసాయిపేట్ మండలం హకీంపేట్ గ్రామానికి చెందిన పత్తి నవ్య కొన్ని రోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నది. సర్జరీ నిమిత్తం రూ. 2.50 లక్షల ఎల్‌వోసీ చెక్కును సీఎం సహాయ నిధి నుంచి అందజేశారు.

చెరువు కట్ట పనులు ప్రారంభం

శివ్వంపేట, మే 21: మండలంలో సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మంగళవారం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలోని పటేల్ చెరువు కట్ట పనులను ఆయన సెహగల్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సెహగల్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని, సెహగల్ ఫౌండేషన్ మరింత గుర్తింపు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నువ్వుల దశరథ, మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, పాపయ్య చారి, నారాయణరావు, నాయక్, సెహగల్ ఫౌండేషన్ సభ్యులు వేమ నారాయణ, సునీల్, బాలరాజ్, సాయి తదితరులు ఉన్నారు.

ఘనంగా నరసింహస్వామి జయంతి

బెజ్జంకి, మే 21 : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు, హోమం, రక్షాబంధనం, అగ్నిప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT LOST
I, SANJAY PATEL, S/o. Prahalad Bhai Patel, R/o. H.No. 12-119/5, Srinagar Colony, Patancheru Town & Mandal, Sangareddy Dist., TS-502 319. I Lost My Original Link Document i.e., (Mother Document) Sale Deed Document bearing No. 2000/1989 while moving from Patancheru to Sub-Registrar Office, Patancheru. If anybody found, please Contact: 7799642222

WANTED
★Well Qualified Experienced High School Teachers for Gandhi Centenary High School, Sangareddy for Maths, English and Librarian immediatly Contact: 9491266562, 6305818044.
NT-328226

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.